

ఎస్‌కెఎస్‌డి కళాశాలలో కేన్సర్‌పై అవగాహన

ప్రజాశక్తి - తణుకు

కేన్సర్ అనేది ప్రాణాంతకమైన వ్యాధి అని, శరీరంలోని కణాలు నియంత్రణ కోల్పోయి, అస్తవ్యస్తంగా విభజన చెంది కణ సమూహాలను ఏర్పరచడం వల్ల కేన్సర్ వస్తుందని, ఈ కణ సమూహాలను ట్యూమర్ అని పిలుస్తారని లెక్చరర్ ఇన్ మైక్రోబయాలజీ ఎ.హారిక అన్నారు. బుధవారం స్థానిక ఎస్‌కెఎస్‌డి మహిళా కళాశాలలో ప్రపంచ కేన్సర్ దినోత్సవంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హారిక మాట్లాడుతూ కేన్సర్ శరీరంలోని ఏ భాగంలోనైనా రావచ్చునని పేర్కొన్నారు. కేన్సర్ రావడానికి జీవనశైలిలో మార్పులు, ఆహార అలవాట్లు కారణం కావచ్చునన్నారు. కేన్సర్ వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలని, ముందుగా స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకుంటే ప్రాణాలకు అపాయం ఉండదని అన్నారు. సర్వైకల్ కేన్సర్‌కి వ్యాక్సిన్ వచ్చిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ యు.లక్ష్మీసుందరీబాయ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ కెవి.శ్యామలాదేవి, సిహెచ్.రమేష్‌బాబు పాల్గొన్నారు.

రోగాల పుట్ట.. వైద్యారోగ్య శాఖ..!

ఎంఆర్‌ఐ, సిటీస్కానింగ్ సెంటర్లపై పర్యవేక్షణ కరువు
రక్త పరీక్ష కేంద్రాలపైనా కొనసాగుతున్న తీవ్ర నిర్లక్ష్యం
అధికారుల నిర్లక్ష్యంతో బలవుతున్న నిండు ప్రాణాలు
ప్రయివేటు స్కానింగ్, రక్త పరీక్ష కేంద్రాల్లో అధికారుల తనిఖీలు నిల్
భారీగా మామూళ్లు ముట్టడమే దీనికి కారణమా..?
స్కానింగ్ సెంటర్ల సమాచారం ఇచ్చేందుకు అధికారులు ససేమిరా

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో లోపాల కారణంగా నిండు ప్రాణాలు బలవుతున్నాయి. ఆ శాఖాధికారుల నిర్లక్ష్యం సామాన్య ప్రజానీకాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. మంగళవారం జిల్లాకేంద్రం ఏలూరులో సుస్మిత డయాగ్నొస్టిక్ సెంటర్‌లో ఓ మహిళ ఎంఆర్‌ఐ స్కానింగ్ తీస్తుండగా మృతి చెందిన ఘటనే అందుకు ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పొచ్చు. ఏలూరు జిల్లాలో అధికారులు చెబుతున్న లెక్కల ప్రకారం వంద వరకూ ఎంఆర్‌ఐ, సిటీ స్కానింగ్ సెంటర్లు ఉండగా, మరో వంద వరకూ రక్త పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. స్కానింగ్, రక్త పరీక్ష కేంద్రాల్లో ప్రతిరోజూ వేలాది మంది పరీక్షల కోసం వెళుతుంటారు. అంత పెద్దసంఖ్యలో రోగులు వెళ్లే స్కానింగ్, రక్త పరీక్ష కేంద్రాలపై వైద్య ఆరోగ్యశాఖ పర్యవేక్షణ అనేది లేకుండాపోయింది. స్కానింగ్, రక్త పరీక్ష కేంద్రాలు నిబంధనలకు అనుగుణంగా నడుస్తున్నాయా.. అక్కడి నిపుణులైన వారిని నియమించారా అనే విషయాలను వైద్యారోగ్య శాఖాధికారులు పట్టించుకోవడం లేదు. స్కానింగ్ సెంటర్లు అనుమతి తీసుకున్న వారు నిర్వహిస్తున్నారా అంటే ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. స్కానింగ్, రక్త పరీక్షా కేంద్రాల నిర్వాహకులతో వైద్యశాఖ అధికారులు కుమ్మక్కై ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి. ప్రయివేటు ఆసుపత్రుల్లో పాటించాల్సిన నిబంధనలను సైతం వైద్య ఆరోగ్యశాఖ పట్టించుకోని పరిస్థితి నెలకొంది. ప్రాణాలు పోయిన సందర్భాల్లో మాత్రమే హడావుడి చేసి నివేదికలు సమర్పించడం, తర్వాత మమ అనిపించడం జిల్లా వైద్యఆర్యోగ శాఖాధికారులకు పరిపాటిగా మారిపోయింది. నిబంధనల ప్రకారం స్కానింగ్ సెంటర్లలో రేడియాలజీకి చెందిన టెక్నీషియన్, రక్తపరీక్ష కేంద్రాల్లో ఎంఎల్‌టికి సంబంధించిన డిప్లమో, బిఎస్‌సి ల్యాబ్ టెక్నీషియన్ వంటి కోర్సులు చదివిన వారుండాలి. చాలా స్కానింగ్ సెంటర్లలో కోర్సులు చేయని అనర్హులను నియమించుకుని పని కానిచ్చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పేస్‌మేకర్ ఏర్పాటు చేసిన రోగికి స్కానింగ్ తీయడంపై అక్కడి వారికి అవగాహన లేకపోవడం కారణంగానే మహిళ మృతి చెందినట్లు తెలుస్తోంది. నిబంధనల ప్రకారం జిల్లా వైద్య శాఖాధికారులు నిరంతరం స్కానింగ్, రక్తపరీక్ష కేంద్రాల్లో తనిఖీలు నిర్వహిస్తూ పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఎక్కడా అటువంటి పరిస్థితి లేకుండా పోయింది. గతంలోనూ అనేక ఘటనలు చోటుచేసుకున్నాయి. జిల్లా కలెక్టర్ దృష్టికెళ్లి ఆదేశిస్తే తప్ప జిల్లా వైద్యశాఖాధికారులు ఏ ఒక్క పనినీ సక్రమంగా చేయని పరిస్థితి ఉంది. జిల్లా వైద్యశాఖ అధికారుల పనితీరు అంతా వారి సొంత ఎజెండా ప్రకారం సాగిపోతుందే తప్ప ప్రజా సమస్యలపై ఉండటం లేదనే చర్చ జనాల్లో సాగుతోంది.



స్కానింగ్ సెంటర్ల సమాచారం ఇవ్వకుండా అధికారుల గోప్యత

జిల్లాలో స్కానింగ్ సెంటర్లకు సంబంధించిన సమాచారం ఇచ్చేందుకు సైతం డిఎంహెచ్ఒ కార్యాలయ అధికారులు, సిబ్బంది వెనుకాడుతున్నారు. స్కానింగ్ సెంటర్లకు సంబంధించి లోపాలు బయటపడతాయనే ఆందోళన వారిలో కన్పిస్తోంది. స్కానింగ్ సెంటర్లు, రక్తపరీక్ష కేంద్రాలకు అనుమతి తీసుకున్న వ్యక్తులు, నిర్వహిస్తున్న వారు చాలా కేంద్రాల్లో వేరుగా ఉన్నట్లు తెలుస్తోంది. అనుమతి తీసుకున్న సర్టిఫికెట్ ఒకరి పేరున, నిర్వహిస్తున్న వారు వేరొకరు ఉంటున్నట్లు రోగుల్లో చర్చ నడుస్తోంది. సంబంధిత విద్య అభ్యసించిన వారు కాకుండా, అనర్హులను తక్కువ జీతాలకు టెక్నీషియన్ల వద్ద పని చేసిన వారిని నియమించుకుని స్కానింగ్‌లు, పరీక్షలు చేయిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయం వైద్య ఆర్యోగశాఖ అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదా అనే అనుమానాలు నెలకొన్నాయి. అసలు విషయాలు బయటికి వస్తాయన్న కారణంతోనే స్కానింగ్, రక్తపరీక్షా కేంద్రాలకు సంబంధించిన సమాచారం డిఎంహెచ్ఒ కార్యాలయంలో ఇవ్వడం లేదని తెలుస్తోంది. సమాచారం ఇవ్వడంలో అక్కడి అధికారులు, సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు మరిన్ని అనుమానాలకు తావిస్తోంది.

ఆది నుంచి వైద్యఆరోగ్య శాఖలో అవినీతి కంపు

జిల్లా వైద్యఆరోగ్య శాఖపై ఆది నుంచి అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. ఆరోగ్యశాఖ సిబ్బంది నియామకంలో సొమ్ము వసూళ్లు, డిప్యూటేషన్లపై సిబ్బంది నియామకంలో జరుగుతున్న అవినీతి వ్యవహారాలు, బిల్లులకు సంబంధించిన అవినీతి ఆరోపణలు.. ఇలా ఎన్నో అవినీతి వ్యవహారాల్లో డిఎంహెచ్ఒ ఆఫీసు కూరుకుపోయింది. ఏదైనా సమస్య వచ్చినప్పుడు విచారణలు చేయడం, మళ్లీ పక్కన పెట్టేయడం అధికారులకు పరిపాటిగా మారింది. డిఎంహెచ్ఒ కార్యాలయాన్ని ప్రక్షాళన చేస్తే తప్ప జిల్లా ప్రజలకు మేలు జరిగే పరిస్థితి కన్పించడం లేదు. జిల్లా ఉన్నతాధికారులు జిల్లా వైద్యఆర్యోగ శాఖ ప్రక్షాళనపై దృష్టి సారించాలని అంతా కోరుతున్నారు.

పట్టభద్రుల ఎంఎల్‌సి స్థానానికి మరో నామినేషన్

మూడుకు చేరిన నామినేషన్లు
నేడు పిడిఎఫ్ అభ్యర్థి రాఘవులు నామినేషన్ దాఖలు
పాల్గొనున్న పిడిఎఫ్ ఎంఎల్‌సిలు, ప్రజాసంఘాల నేతలు


నామినేషన్ దాఖలు చేస్తున్న జి.బాలాజి

ప్రజాశక్తి - ఏలూరు

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి ఇప్పటి వరకూ మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. ఏలూరు జిల్లా భీమడోలుకు చెందిన గుండుమోలు బాలాజీ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఏలూరు కలెక్టరేట్లో పట్టభద్రుల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వికి ఆయన ఒక సెట్ నామినేషన్ పత్రాలను సమర్పించారు. అభ్యర్థి గుండుమోలు బాలాజీతో రిటర్నింగ్ అధికారి ప్రమాణం చేయించారు. ఈ నెల మూడో తేదీన నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవ్వగా రోజుకు ఒకటి చొప్పున మూడు రోజుల్లో మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నెల పదోతేదీ వరకూ నామినేషన్ల ప్రక్రియ కొనసాగనుంది. మరో ఐదు రోజులు మాత్రమే నామినేషన్ల గడువు మిగిలి ఉండగా ఇందులో రెండురోజులు సెలవులు ఉన్నాయి. చివరి రోజున ఎక్కువస్థాయిలో నామినేషన్లు దాఖలయ్యే అవకాశం కన్పిస్తోంది.

నేడు పిడిఎఫ్ అభ్యర్థి నామినేషన్

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి అభ్యర్థిగా పిడిఎఫ్ తరపున డివి.రాఘవులు గురువారం నామినేషన్ వేయనున్నారు. కార్యక్రమంలో పిడిఎఫ్ ఎంఎల్‌సిలు, ప్రజాసంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొనే అవకాశం ఉంది. స్థానిక సిఐటియు కార్యాలయం నుంచి ఫైర్‌స్టేషన్, డిఇఒ కార్యాలయం మీదుగా కలెక్టరేట్ వరకూ పెద్దఎత్తున ర్యాలీగా వెళ్లి పిడిఎఫ్ అభ్యర్థి నామినేషన్ వేసేలా ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ప్రత్యేక సమావేశం సైతం పిడిఎఫ్ నాయకులు నిర్వహించనున్నారు. అధికార టిడిపికి చెందిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ఈ నెల పదో తేదీన నామినేషన్ వేయనున్నట్లు ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు.

ఎంసిలోనే కలెక్టరేట్ భవనాలు నిర్మించాలి

శాసనమండలి ఛైర్మన్‌కు అఖిలపక్షం, ప్రజాసంఘాల నేతలు వినతి


మోషేన్‌రాజుకు వినతిపత్రం అందిస్తున్న నేతలు

ప్రజాశక్తి - భీమవరం

భీమవరం మార్కెట్ యార్డులోనే జిల్లా కలెక్టరేట్ శాశ్వత భవనలు నిర్మించేలా కృషి చేయాలని శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజును అఖిలపక్షం, ప్రజాసంఘాల నేతలు కోరారు. జిల్లా కలెక్టరేట్ స్థల మార్పు ప్రచారంపై బుధవారం అఖిలపక్ష నేతలు ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజును కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఏర్పాటుకు పర్మినెంట్ భవనాల కోసం బైపాస్ రోడ్‌లోని మార్కెట్ యార్డులో స్థలం కేటాయిస్తూ జిఒ నెం.124 జారీ చేశారని గుర్తు చేశారు. 20 ఎకరాలు కేటాయించి రెవెన్యూకు బదలయించారని తెలిపారు. ప్రభుత్వం మారిన తర్వాత కలెక్టరేట్ స్థలం మార్పుపై విస్తృత ప్రచారం జరుగుతుందన్నారు. దీనిపై సిపిఎం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ నిర్వహించామన్నారు. ఈ విషయమై మంగళవారం రాత్రి స్థానిక ఎంఎల్‌ఎ పులపర్తి రామాంజనేయులును కలిశామని తెలిపారు. కలెక్టరేట్ భీమవరంలోనే ఉంటుందని స్పష్టం చేశారని తెలిపారు. అయితే గత ప్రభుత్వం జారీ చేసిన జిఒ124ను అమలు చేసి మార్కెట్ యార్డు స్థలంలోనే శాశ్వత భవనాలు నిర్మించేలా కృషి చేయాలని మోషేన్‌రాజును కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్ ప్రజలందరికీ అందుబాటులోనే ఉండాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు తమ సమస్యలను చెప్పేందుకు కలెక్టరేట్‌కు వస్తారని, నలుదిక్కుల నుంచి వచ్చే ప్రజలకు భీమవరం సెంటర్ పాయింట్‌గా ఉందన్నారు. వైసిపి పట్టణాధ్యక్షులు గాదిరాజు రామరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన జిఒ ఆధారంగానే కలెక్టరేట్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ అందుబాటులో ఉండాలంటే మార్కెట్ యార్డు అనువైన స్థలమన్నారు. ఈ అంశాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతకాయల బాబూరావు, పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు, సిపిఐ జిల్లా నాయకులు చెల్లబోయిన రంగారావు, మల్లుల సీతారాం ప్రసాద్, ఎంసిపిఐ (యు) నాయకులు కోలాబత్తుల మహంకాళి పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాల్సిందే..

కార్మిక చట్టాలు అమలు చేయాలి
సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు
సిఐటియు ఆధ్వర్యాన నిరసనల వెల్లువ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు అన్నారు. సిఐటియు దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా బుధవారం స్థానిక కెఎన్ రోడ్డులో బహిరంగ సభ నిర్వహించి అనంతరం పోలీసు ఐల్యాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికవర్గం బ్రిటీష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు మంచం కోళ్ల లా తయారు చేసి లేబర్ కోడ్‌ల పేరుతో కార్మికులను కట్టు బానిసుల్లా మార్చేందుకు గట్టి ప్రయత్నం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో యజమానులు కార్మిక చట్టాలు అమలు చేయకపోయినా, పిఎఫ్ సకాలంలో చెల్లించకపోయినా, వేతనాలు సకాలంలో పెంచకపోయినా, కోతలు పెట్టినా ఉన్న శిక్షలన్నీ మోడీ ప్రభుత్వం రద్దు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు జన్మ హక్కుగా భావించే సమ్మె హక్కును నిర్వీర్యం చేస్తుందని, యూనియన్ పెట్టుకునే హక్కునూ కాలరాస్తుందని అన్నారు. 45 కోట్ల మందిలో తొమ్మిది కోట్ల మందికే కొన్నయినా చట్టాలు ఉన్నాయని, 36 కోట్ల మందికి అసలు ఎటువంటి చట్టాలూ లేవని ఆయన స్పష్టం చేశారు. దేశానికి తిండి పెట్టే వాళ్లు, సంపద సృష్టించే వాళ్లకు ఎటువంటి ప్రయోజనాలూ లేకుండా చేసి, పెట్టుబడిదారులైన అంబానీ, అదానీలకు దేశ సంపద మొత్తం దోచిపెట్టేలా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా అన్ని కార్మిక, ఉద్యోగ సంఘాలను కలుపుకుని నిరవధిక సమ్మె చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ చట్టాలపై రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం కూడా పునరాలోచన చేయాలని కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకొచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగానికి వ్యతిరేకంగా, మనుధర్మ శాస్త్రానికి అనుకూలంగా పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా ప్రయివేటీకరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపద మొత్తం పోగు చేసి దేశ, విదేశీ కార్పొరేట్లకు దారాదత్తం చేస్తుందన్నారు. ఈ విధానాలను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ప్రజావ్యతిరేక విధానాలను వీడాలని కోరారు. ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు కోనాల భీమారావు మాట్లాడుతూ కార్మికులు ఐక్య పోరాటాలు నిర్వహించాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులపై భారాలు మోపేలా మోడీ పాలన ఉందని విమర్శించారు. శ్రామిక మహిళా జిల్లా నాయకులు డి.కళ్యాణి మాట్లాడుతూ మోడీ పాలన ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసి నిరుద్యోగాన్ని పెంచుతుందని విమర్శించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నేతలు జి.రామకృష్ణ, ఇంజేటి శ్రీను, సిహెచ్.రంగారావు, రాజేశ్వరి, మాధవి, కె.వెంకటేశ్వరరావు, కె.సోమేశ్వరరావు, ఎం.ఆంజనేయులు, డి.నాగేశ్వరరావు, సూరిబాబు, నీలాపు రాజు, బి.వరలక్ష్మి పాల్గొన్నారు.


తాడేపల్లిగూడెంలో భారీ ప్రదర్శన

పాలకొల్లు: లేబర్ కోడ్‌లను రద్దు చేసి పాత కార్మిక చట్టాలనే పటిష్టంగా అమలు చేయాలని సిఐటియు నాయకులు జవ్వాది శ్రీనివాసరావు, దిగుపాటి రాజగోపాల్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. స్థానిక సంఘ కార్యాలయం నుండి గాంధీ బొమ్మల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. కార్మిక వర్గానికి వ్యతిరేక విధానాలు అమలు చేస్తే ప్రతిఘటన తప్పదని వారన్నారు. కార్యక్రమంలో గుబ్బల సత్యనారాయణ, పురుషోత్తం, గంగరాజు, వీరవల్లి సత్యనారాయణ, వేగి రత్తయ్య, తమ్మా సూర్యారావు, చల్లా సోమేశ్వరరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పెనుమంట్ర: లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని కౌలురైతుల సంఘం నేత కేతా గోపాలన్ డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు, ప్రజాసంఘాల ఆధ్వర్యాన స్థానిక చిన వంతెన నుంచి బ్రాహ్మణచెర్వు సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు కాటికి వెంకటేష్, సిహెచ్.అప్పారావు, మాదాసు లక్ష్మణరావు, గంటి ఆంజనేయులు శ్రీరామచంద్రమూర్తి, రేచర్ల భాస్కరరావు, బి.ఏడుకొండలు, కోట శ్రీను, మాదాసు లక్ష్మణరావు, కె రామకృష్ణ, సరళ రాజు పాల్గొన్నారు. మార్టేరు సెంటర్‌లో చేపట్టిన నిరసనను ద్దేశించి సిఐటియు నేత కె.సుబ్బరాజు మాట్లాడగా సీనియర్ నేత సూర్నీడి వెంకటేశ్వరరావు, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

మొగల్తూరు: కార్మికులకు, ఉద్యోగులకు నష్టం కలిగించే లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు ఒడుగు శ్రీను, యడ్ల చిట్టిబాబు, ఆదూరి సాంబమూర్తి, అద్దాల ఏడుకొండలు, చిలకలపూడి నాగేశ్వరరావు, జి.పెద్దింట్లు, రాజీ పాల్గొన్నారు.

పాలకోడేరు: కేంద్ర తీసుకొచ్చిన లేబర్ కోడ్‌ల రద్దు కోరుతూ పాలకోడేరులో కార్మికులు, స్కీమ్ వర్కర్లు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్నుద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి డి.కళ్యాణి, మండల అధ్యక్షులు ఎస్.లారెన్స్‌కుమారి మాట్లాడారు. కార్యక్రమంలో విమలకుమారి, విజయలక్ష్మి, సుందర్ మాణిక్యం, శ్వేత, మంగ పాల్గొన్నారు. విస్సాకోడేరులో సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. రావిచెట్టు సెంటర్లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శేషపు అశ్రియ్య మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కలిదిండి గోపాలరాజు, శ్రీను, శ్రీనివాస్, సత్యనారాయణ, పోతురాజు పాల్గొన్నారు.

అత్తిలి: అత్తిలి సెంటర్లో సిఐటియు ఆధ్వర్యాన నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు కేతా గోపాలన్ మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కర్రి ధర్మేంద్ర, నేతలు వి.రాంబాబు, బొంతు సుబ్బారావు, కాసుల కాశీ విశ్వేశ్వరరావు, బి.శ్రీను, కె.రమేష్, మాణిక్యాలరావు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బత్తుల విజయకుమార్ పాల్గొన్నారు.

ఉండి: లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు ధనికొండ శ్రీనివాస్, కొట్టాడ వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక పెద్ద వంతెన సెంటర్‌లో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో మజ్జి నాగేశ్వరరావు, కంది గణపతి, కట్టా రవి పాల్గొన్నారు.

ఆచంట: లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని సిఐటియు కార్యాలయం నుంచి కచేరి సెంటర్ వరకూ ర్యాలీ చేపట్టి అక్కడ నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ వైట్ల ఉషారాణి మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.విజయలక్ష్మి, గుత్తుల శ్రీదేవి, మోహన్‌రావు, తలుపూరు బుల్లబ్బాయి, సిర్రా నరసింహమూర్తి, కుసుమే జయరాజు, బండి రంగారావు, తోటపల్లి సత్యనారాయణ, సిర్రా విఘ్నేశ్వరుడు, గుత్తుల రంగారావు, బాలాజీ, ఏడుకొండలు పాల్గొన్నారు.

తణుకు: మోడీ ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేసే లేబర్ కోడ్‌లు అమలు చేస్తే నిరవధిక సమ్మె చేపడతామని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ హెచ్చరించారు. స్థానిక నరేంద్ర సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. అనంతరం నరేంద్ర సెంటర్ నుండి బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడారు. కార్యక్రమంలో సంఘాల నేతలు గుబ్బల గోపి, గార రంగారావు, ఎం.రమేష్, అడవి నిర్మలాదేవి, అర్జి కృష్ణబాబు, టి.భారతి, వి.ధనలక్ష్మి, ఎం.వెంకటలక్ష్మి, ఎస్.శ్రీదేవి, జి.రత్నకుమారి, శారద, నాసరి రత్నం పాల్గొన్నారు.

పెనుగొండ: లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యాన నిరసన ర్యాలీ చేపట్టారు. పంచాయతీ పార్కు దగ్గర నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో నాగిశెట్టి గంగారావు, ఆవుల శ్రీనివాసరావు, కానూరి తులసి, కంకిపాటి లక్ష్మీకుమారి, శేషారత్నం, దుర్గ, దుర్గ పాల్గొన్నారు.



తణుకులో..

ఇరగవరం: లేబర్ కోడ్‌లను నిరసిస్తూ ఇరగవరంలో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కామన మునిస్వామి మాట్లాడగా నాయకులు జుత్తిగ రామాంజనేయులు, పిల్లి కోటేశ్వరరావు, ధనాల అప్పారావు, భూలక్ష్మి, వెంకటలక్ష్మి, కృపావతి, హేమలత, రోజా, లక్ష్మీనారాయణమ్మ, వి.చంద్రలక్ష్మి, ఎ.తులసి పాల్గొన్నారు.

నరసాపురం: లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు, జిల్లా ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్యనారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో కోరాడ బద్రి, పున్నమి అప్పలనాయుడు, కోడి లక్ష్మణ్, వాసా రామలింగం, పొన్నాడ మల్లేష్, బోడసింగ్ అప్పారావు, జి.రాజేశ్వరి, జి.విజయలక్ష్మి, ఎ.ఆదిలక్ష్మి, నిర్మల కుమారి, సుజాత పాల్గొన్నారు.



భీమవరంలో..

భీమవరం: నిర్బంధాలతో కార్మికుల హక్కులను కాలరాస్తే కార్మిక వర్గం ప్రతిఘటన తప్పదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు హెచ్చరించారు. సిఐటియు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం ప్రకాశంచౌక్‌లో ధర్నా నిర్వహించారు. తొలుత స్థానిక సిఐటియు కార్యాలయం నుంచి ప్రకాశం చౌక్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేయడాన్ని ఖండించారు. రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల బాబూరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం

జిల్లా అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలి

సన్న, చిన్నకారు రైతులు, నిరుపేదలు, చిరు వ్యాపారులకు ప్రాధాన్యతివ్వాలి
బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ నాగరాణి


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో వివిధ రంగాలకు విరివిగా రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. సన్న, చిన్నకారు రైతులు, నిరుపేదలు, చిరు వ్యాపారులకు మొదటి ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో బ్యాంకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి సంబంధిత అధికారులతో మాట్లాడారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి జిల్లా వార్షిక రుణ ప్రణాళిక రూ.24,003 కోట్ల లక్ష్యంగా నిర్ణయించామన్నారు. దీనికి బ్యాంకర్లు రుణాలు మంజూరులో తమవంతు సహకారాన్ని అందించి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ప్రాధాన్యత రంగాలకు రూ.20,473 కోట్లు రుణాలు లక్ష్యంగా నిర్ణయించగా, వాటిలో తక్కువ కాలవ్యవధి వ్యవసాయ రుణాలు రూ.8,899 కోట్లకుగాను రూ.5083 కోట్లు ఇప్పటి వరకు మంజూరు చేశారని తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ 4,235 కోట్లకుగాను రూ.2,960 కోట్లు మంజూరు చేశారని, వ్యవసాయ సాంకేతిక పరికరాలు తదితరాలకు రూ.1,019 కోట్లు మంజూరు చేశారని, మిగిలిన లక్ష్యాలను మార్చిలోగా పూర్తి చేయాలని అన్నారు. డిసెంబర్ నెలాఖరు నాటికి సిసిఆర్‌సి కార్డుల ద్వారా రూ.180 కోట్లు కౌలు రైతులకు రుణాలు మంజూరు చేశారని, ఇంకా ఎక్కువగా లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. బ్యాంకర్ల సమావేశంలో డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఎ.నాగేంద్రప్రసాద్, యుబిఐ రీజనల్ మేనేజర్ పి.సంగీతకుమారి, ఆర్‌బిఐ ఎల్‌డిఒ కె.రాజేష్, నాబార్డు డిడిఎం టి.అనిల్‌కాంత్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి జెడి.వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఎ పీడీ ఎంఎస్ఎస్.వేణుగోపాల్, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ కె.మురళీకృష్ణ, జిల్లా చేనేత జౌళి శాఖాధికారి కె.అప్పారావు, వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

సమన్వయంతో నులి పురుగుల నివారణకు కృషి

19 ఏళ్లలోపు పిల్లలు అందరికీ నులిపురుగుల నివారణ మాత్రలను తప్పక ఇప్పించేలా సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. బుధవారం ఆమె జాతీయ నులిపురుగుల దినోత్సవంపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో సుమారు 3,61,272 మంది బాల, బాలికలకు ఈ నెల 10న నిర్దేశిత మోతాదు ప్రకారం ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా ఇప్పించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సమావేశంలో రాష్ట్రీయ బాల స్వస్థ్య కోఆర్డినేటర్ డాక్టర్ బి.భావన, డిసిహెచ్ఎస్ పి.సూర్యనారాయణ, ఎన్‌టిఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కీర్తికిరణ్, నరసాపురం డిప్యూటీ డిఎంహెచ్‌ఒ డాక్టర్ స్వరూప్, డిఇఒ ఇ.నారాయణ, ఐసిడిఎస్ పీడీ బి.సుజాతరాణి, జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి, ఇంటర్ ఎడ్యుకేషన్ సూపరింటెండెంట్ ఎ.అనంతలక్ష్మి, పిహెచ్‌సి వైద్యులు, వైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.


కేంద్ర బడ్జెట్ ప్రతులు దహనం


బడ్జెట్ పత్రాలు దహనం చేస్తున్న నాయకులు

గణపవరం : కార్మికులకు నష్టం కలిగించి, కార్పొరేట్లకు మేలు చేసే లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ అన్నారు. బుధవారం గణపవరంలోని స్థానిక పోలీస్ ఐలాండ్ వద్ద బడ్జెట్ పత్రాలను ప్రజాసంఘాల నాయకులు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల అధ్యక్షులు ఎం.వెంకటరావు అధ్యక్షత వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.రూప్సీ మాట్లాడుతూ అనేకమంది ప్రాణత్యాగాల ద్వారా సాధించిన కార్మిక చట్టాలను కార్పొరేట్లకు అనుకూలంగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు లాభాలు పెంచేదిగా ఉందన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పెన్మెత్స నరసింహమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నరాలశెట్టి రాజుకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి నష్టం కలిగించేలా నిధుల తగ్గింపుదల, రాబోయే రోజుల్లో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎండి హసీనా బేగం, ఐ.రామకోటి, సోదదాసి సంజీవరావు, కె.వరలక్ష్మి, బి.ఏసేబు రాణి, కె.మహాలక్ష్మి పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్ కేంద్రం తనిఖీ

మార్చిలోగా ప్లాంట్ పునరుద్ధరించాలి : మంత్రి


విద్యుత్ ప్లాంట్‌ను తనిఖీ చేస్తున్న మంత్రి

భీమవరం టౌన్: గొల్లవానితిప్ప రోడ్‌లో ఉన్న సోలార్ విద్యుత్ కేంద్రాన్ని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం సాయంత్రం జిల్లా పర్యటనలో భాగంగా ఎపిఐఐసి ఛైర్మన్ మంతెన రామరాజు, నరసాపురం ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్‌లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్వహణ గురించి మాట్లాడుతూ 2015లో అప్పటి ప్రభుత్వం గొల్లవానితిప్ప గ్రామ సమీపంలోని పంటకాలవ స్థలం వృధా కాకుండా రూ.7 కోట్లతో నెడ్ క్యాప్ ద్వారా సింగిల్ మెగా వాట్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని నిర్మించి 2016లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించారని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం విద్యుత్ ప్లాంటును గాలికి వదిలేయడంతో నిరుపయోగంగా ఉంచినందున విద్యుత్ ఉత్పాదన నిలిచిపోయిందని ఆకస్మిక తనిఖీలో బయటపడిందన్నారు. వెంటనే నెడ్ క్యాప్ అధికారులతో మాట్లాడి ప్లాంట్ నిర్వాహణ చేపట్టి మార్చి నెలాఖరు నాటికి తిరిగి ప్రారంభించాలని ఆదేశించారు.

7న మదర్ నెస్ ఆసుపత్రి ప్రారంభం

తల్లీబిడ్డల ఆరోగ్యమే లక్ష్యం
గ్రామాల్లో ఆధునిక వైద్యం అందిస్తాం : డైరెక్టర్ డాక్టర్ వంశీ శివరామరాజు

ప్రజాశక్తి - భీమవరం టౌన్

భీమవరం జెపి రోడ్డులోని పాత బిజెపి కార్యాలయం ఎదురుగా ఈనెల 7వ తేదీన మదర్ నెస్ ఆసుపత్రిని ప్రారంభిస్తున్నామని మదర్ నెస్ ఫౌండర్ అండ్ డైరెక్టర్, చిన్నపిల్లల వ్యాధుల సీనియర్ వైద్య నిపుణులు డాక్టర్ వి.వంశీ శివరామరాజు వెల్లడించారు. హాస్పిటల్ ప్రాంగణంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆధునిక వైద్యం గ్రామీణులకు సైతం అందుబాటులోకి తీసుకుని రావాలని మదర్ నెస్ ఆసుపత్రి భీమవరంలో ప్రారంభిస్తున్నామని, వంధ్యత్వం(సంతాన లేమి) ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోందని, మా ఆసుపత్రిలో వంధ్యత్వానికి ప్రపంచస్థాయి చికిత్స అందించడమే తమ లక్ష్యమని అన్నారు. సంస్థ ఫౌండర్, డైరెక్టర్ వైద్య విద్యలో గోల్డ్ మెడలిస్ట్, గైనకాలజిస్ట్, ఫెర్టిలిటీ వైద్య నిపుణులు డాక్టర్ కె.మానస శ్రావ్య మాట్లాడుతూ పసి ప్రాణాల రక్షణే తమ ధ్యేయమని, శిశుమరణాలు అరికట్టాలనే లక్ష్యంతో ఈ సంకల్పం తీసుకున్నామని, సామాన్యులకు సైతం కార్పొరేట్ వైద్యం అందించేందుకు మా వైద్య బృందం ఆలోచన చేసిందన్నారు. తొలిసారిగా ఈ ఆధునిక వైద్యం భీమవరంలో అందుబాటులోకి తీసుకొని వస్తున్నామని, అధునాతన, సాంకేతిక పరిజ్ఞానంతో వైద్య సేవలు అందించాలంటే చాలా వ్యయప్రయాసలతో కూడినదేనని, అయినప్పటికీ ఇక్కడ ప్రజలు వైద్యం కోసం సుదూర నగరాలకు వెళ్లాలంటే చాలా సమయం పడుతుందన్నారు. సమయానికి వైద్య సేవలు అందితేనే ప్రాణం నిలబెట్టిన వారం అవుతామని, మదర్ నెస్ ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యం మా లక్ష్యమని, ఆ దిశగానే ఆసుపత్రి ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామన్నారు. సామాన్య కుటుంబాలకు కూడా ఆధునిక చికిత్సలు అందించాలని భావించి పెద్దల ఆశీస్సులతో దేశ, విదేశాల్లో, మహా నగరాల్లో వైద్యం అందించే వైద్యులను భీమవరం ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. మా ఆసుపత్రిలో ప్రసూతి గైనకాలజీ సేవలు, ఫెర్టిలిటీ సేవలు, నవజాత శిశువులు, చిన్న పిల్లల వైద్య సేవలు, ఎన్ఐసియు సేవలు, ఎయిర్ హేండ్లింగ్ తో కూడిన ఐసోలేషన్ యూనిట్లు 24/7 ఆసుపత్రిలో ఎమర్జెన్సీ వైద్య సేవలు, అంబులెన్సు సర్వీస్ ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ పివి.చైతన్య వర్మ, కో ఫౌండర్ అండ్ డైరెక్టర్, రేడియాలజీ డాక్టర్ వి.దుర్గామౌనిక, గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీమాధురీ బట్టు, కో ఫౌండర్ అండ్ డైరెక్టర్ డాక్టర్ పి.వంశీకృష్ణంరాజు, డాక్టర్ పంచల సందీప్, డాక్టర్ గోకుల్ నాథ్ మాట్లాడారు.


బ్రోచర్ ఆవిష్కరిస్తున్న హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ వంశీ శివరామరాజు, డాక్టర్లు

బాల్యవివాహాలపై అవగాహన

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, విద్యార్థినులు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సిడిపిఒ సిహెచ్.ఇందిర అన్నారు. మండలంలోని శివదేవుని చిక్కాల జెడ్పిహెచ్ స్కూల్లో బుధవారం బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిడిపిఒ సిహెచ్.ఇందిర మాట్లాడుతూ చదువుకునే వయసులో పనిచేయడం, పెళ్లిళ్లు చేయడం నేరమని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సైకిల్ ర్యాలీలో 9, 10వ తరగతి విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎ.మంగ, ప్రధానోపాధ్యాయులు పి.రాము, దుర్గ, ఎఎన్ఎం కె.రత్నం, అంగన్వాడీ కార్యకర్తలు కె.సత్యశ్రీ, విజయ పాల్గొన్నారు.

వైఎన్లో జాతీయ సమైక్యత ఊరేగింపు

నరసాపురం: స్థానిక వైఎన్ కళాశాలలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ సమైక్యత శిబిరంలో మూడవ రోజు బుధవారం జాతీయ సమైక్యత ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నరసాపురం ఆర్డిఒ దాసిరాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా దాసిరాజు మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు తమ రాష్ట్రాల కట్టుబాట్లను, ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ ఈ ఊరేగింపు చేయడం, దీని ద్వారా ప్రజలలో ఇతర రాష్ట్రాల కట్టుబాట్లను చూసే విధంగా ఉండడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు, కోశాధికారి పోలిశెట్టి శ్రీరామ రామారావు, గవర్నమెంట్ బాడీ సభ్యులు గుడిమెట్ల సాయి రాధాకృష్ణ, రెడ్డప్ప ధవేజి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతపల్లి కనకారావు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

పాలకొల్లు రూరల్ : మండలంలోని అగర్తిపాలెం గ్రామ గొల్లగూడెం, జిన్నూరు ఛానల్ పక్క నుంచి పోలిశెట్టి వారి పొలం వరకు రూ.10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డును కూటమి నాయకులు పరిశీలించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి రామానాయుడు ఈ రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించారు. దీంతో గ్రామస్తులతో పాటు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదే గ్రామంలో రూ.30 లక్షలతో సొసైటీ నుంచి శ్రీరెడ్డి రాఘవులు ఇంటి వరకు నిర్మాణం జరిగిన సిమెంట్ రహదారిని నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కవులె లక్ష్మీకుమారి, క్లస్టర్ ఇన్ఛార్జి కోడి విజయ భాస్కర్, శ్రీరెడ్డి బాబులు పాల్గొన్నారు.

మెంటల్ హెల్త్పై అవగాహన

పాలకొల్లు : పాలకొల్లు శ్రీదద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లు, హెల్త్ కేర్ సెంటర్, ఆర్ఆర్సి, జెసిఐ సంయుక్త ఆధ్వర్యంలో మెంటల్ హెల్త్పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్గా డాక్టర్ బి.గంగాధర్ పిడియాట్రిక్ సైకాలజిస్ట్,(హైదరాబాద్) విచ్చేసి విద్యార్థులకు మెంటల్ స్ట్రెస్, మెంటల్ హెల్త్ పై అవగాహన కల్పించారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్లడ్ గ్రూపింగ్, బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 20 మంది విద్యార్థులు బ్లడ్ డొనేట్ చేశారు. లయన్స్ రూరల్ క్లబ్ ప్రెసిడెంట్ ఎన్.సుబ్బారావు, రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.వి. రంగారావు, విజయ డయాగ్నస్టిక్ ల్యాబ్ అధినేత కొమ్ముల మురళీకృష్ణ పాల్గొన్నారు.

7 నుంచి గోస్తనీ నది 94వ తీర్థోత్సవాలు

ప్రజాశక్తి - పాలకోడేరు


ఆవిష్కరిస్తున్న మాధవి

మోగల్లు శివారు పాలకోడేరులో ఈనెల 7వ తేదీ నుంచి 94వ తీర్థ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు గోస్తనీ నది తీర్థోత్సవ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గాదిరాజు కృష్ణంరాజు(బాబు) సతీమణి మాధవి తెలిపారు. 9వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించే తీర్థోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పాలకోడేరులో తీర్థ ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను బుధవారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరో శాఖగా భావించే గోస్తనీ నది ఒడ్డున ఉన్న వెంకటేశ్వర స్వామి, రామాలయం ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు చేసి ఉత్సవాలు ప్రారంభిస్తామన్నారు. మూడు రోజుల పాటు చిన్నారులతోపాటు పెద్దలకు ఆహ్లాదం కలిగించే అనేక వినోద కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ తీర్థ మహోత్సవాల్లో యాత్రికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రాజశేఖర్ విజయానికి కృషి చేయాలి

పాలకొల్లు : పట్టభద్రుల ఎంఎల్సి నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరమ్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎంఎల్సి అంగర రామ్మోహన్ కోరారు. బుధవారం స్థానిక మాంటిస్సోరీ హైస్కూల్ నుంచి ఆయన ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్సి మాట్లాడుతూ రాజశేఖర్ గెలుపుకు తన వంతు కృషి చేయాలని పట్టభద్రులను కోరారు. కూటమి నాయకులు జివి, పెద్దిరెడ్డి బాబు పాల్గొన్నారు.

భీమవరం టౌన్ : తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల కూటమి ఎంఎల్సి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ప్రచార కరపత్రాన్ని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్ఛార్జ్ తోట సీతారామలక్ష్మి బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సీతారామలక్ష్మి మాట్లాడుతూ ఎన్డిఏ కూటమి ప్రభుత్వం కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ మంచి ప్రభుత్వంగా ప్రజల నుంచి మన్ననలు పొందుతూ పరిపాలన సాగిస్తున్నాయన్నారు. కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

నరసాపురం: ఈనెల 27వ తేదీ జరగబోయే ఉభయ గోదావరి జిల్లాల ఎంఎల్సి ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ను అఖండ విజయంతో గెలిపించాలని కూటమి నాయకులు ఎం.ఎ.షరీఫ్, బొమ్మిడి నాయకర్, కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. బుధవారం టిడిపి కార్యాలయంలోని సమావేశంలో వారు తెలిపారు.

నేరాలు - ఘోరాలు

భారీ చోరీలో దొంగల అరెస్టు

348 గ్రాముల బంగారం స్వాధీనం

ఎస్పి అద్నాన్ నయీం అస్మీ

ఆకివీడు : ఆకివీడు పోలీస్ సర్కిల్ పరిధిలో ఇటీవల జరిగిన దొంగతనంలో తమ సిబ్బంది చాకచక్యంగా కేసును చేధించారని ఎస్పి అద్నాన్ నయీం అస్మీ చెప్పారు. బుధవారం స్థానిక సర్కిల్ పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పెద మిల్లెల సిల్వర్ స్ప్రింగ్ విల్లాస్లో ఇటీవల జరిగిన దొంగతనాన్ని అతి చాకచక్యంగా తమ సిబ్బంది చేధించారన్నారు. ఈ దొంగతనంలో 348 గ్రాముల(43.5) కాసుల విలువైన 18 బంగారు వస్తువులను తమ సిబ్బంది స్వాధీనం చేసుకున్నామన్నారు. విల్లాస్లో కాపురం ఉన్న ఒక కుటుంబానికి చెందిన వారు ఈనెల 1వ తేదీన హైదరాబాద్ వెళ్లి నాలుగో తేదీ ఇంటికి వచ్చేసరికి ఇంట్లో దొంగతనం జరిగినట్లు ఫిర్యాదు చేశారన్నారు. వెంటనే పోలీసులు డిఎస్పి ఆర్.జైసూర్య ఆధ్వర్యంలో ఎస్ఐ శ్రీనివాసరావు, మరో బృందం [illegible] స్థానిక ఎస్ఐ హనుమంతు నాగరాజు సిబ్బందితో కలిసి పట్టుకున్నారన్నారు. [illegible] మోటార్ సైకిల్ దొంగతనం చేస్తున్నాడని పట్టుకున్నట్లు తెలిపారు. సమావేశంలో డిఎస్పి జైసూర్య, సిఐ వి.జగదీశ్వరరావు, ఆకివీడు, కాళ్ల ఎస్ఐలు పాల్గొన్నారు.

ఆటో బోల్తా

ప్రయాణీకులకు స్వల్ప గాయాలు

ప్రజాశక్తి - పెనుమంట్ర

మార్టేరు నుంచి పాలకొల్లు వెళ్లే రూటులోని పెట్రోల్ బంకు సమీపంలో ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న పలువురికి స్వల్ప గాయాలు అయ్యాయి. గాయపడిన వారిలో మూడు నెలల పసికందు కూడా ఉంది. ఆటో నడుపుతున్న వ్యక్తి కుటుంబసభ్యులతో ప్రయాణీకులను స్థానికులు తెలిపారు. అయితే ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

సంపద తయారీ కేంద్రాలు పునరుద్ధరించాలి : ఇఒపిఆర్డి

తాడేపల్లిగూడెం : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను పునరుద్ధరించాలని మండల పంచాయతీల విస్తరణాధికారి ఎం.వెంకటేష్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం మాధవరం, మారంపల్లి గ్రామాల్లో బుధవారం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రాలలోని ప్లాస్టిక్ వ్యర్థాలు, తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే క్రమాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామంలోని సేకరించిన నాయిడ పిట్ వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మారంపల్లి ఉప సర్పంచి సరిపల్లె పెద్ద కృష్ణంరాజు, కార్యదర్శులు ఫణికుమార్, అహ్మద్, శ్రీకృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన

తాడేపల్లిగూడెం : ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను వెంట ఉంచుకోవాలని తాడేపల్లిగూడెం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నాయక్ తెలిపారు. 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం తాడేపల్లిగూడెం ప్రాంతీయ రవాణా కార్యాలయంలో ఆటో, కారు డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ రవాణా శాఖ అధికారి డిఎస్.నాయక్ మాట్లాడుతూ వాహనాల డాక్యుమెంట్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికేట్, పర్మిట్, పొల్యూషన్ సర్టిఫికెట్ తప్పకుండా వాహనాలతో పాటు ఉంచుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రకాశం సర్టిఫికెట్స్ డిజిటల్ రూపంలో చూపించవచ్చని తెలిపారు. రోడ్డు గుర్తులు పాటిస్తూ వాహనాన్ని నడిపితే ప్రమాదాలు జరగకుండా చూసుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ వైద్యాధికారి హను మలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గుడ్ సమారిటన్, ఫస్ట్ ఎయిడ్, సిపిఆర్ గురించి వివరంగా తెలియజేశారు.

దోమల నిర్మూలనకు ఫాగింగ్

పాలకొల్లు రూరల్: పాలకొల్లు రూరల్ పంచాయతీలో పెరుగుతున్న దోమలను అరికట్టడానికి 2 ఆగ్రో మినీ గ్యాస్ ఫాగింగ్ మిషన్లు వినియోగిస్తున్నట్లు పంచాయతీ ప్రత్యేక అధికారి టి.మూర్తి బాబు చెప్పారు. బుధవారం రూరల్ పంచాయతీ ఆఫీస్ వద్ద మిషన్లను ఆయన ప్రారంభించారు. గతంలో పెద్ద మిషన్ల వల్ల వీధి మధ్యలో కొట్టవలసి వచ్చేదని, ప్రస్తుతం చిన్నవి డ్రెయిన్ మీద దోమలపై పడటం వల్ల దోమల నివారణ బాగా జరుగుతుందని చెప్పారు. రూరల్ పంచాయతీలోని 9 ప్రాంతాల్లో బాగా జరుగుతుందన్నారు. టిడిపి మండల కార్యదర్శి పాముల రజనీ కుమార్, కార్యదర్శి సిహెచ్.సత్యనారాయణ పాల్గొన్నారు.

మద్యం షాపుల దరఖాస్తు గడువు పెంపు

తాడేపల్లిగూడెం: తాడేపల్లిగూడెం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గీత కార్మికులకు కేటాయించబడిన మద్యం షాపులకు ఈనెల 8వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తులు స్వీకరించబడునని తాడేపల్లిగూడెం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆఫీసర్ బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

నరసాపురం : నరసాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గీత సామాజిక వర్గానికి మూడు మద్యం షాపుల కేటాయింపునకు దరఖాస్తుల గడువును పొడిగించినట్లు ఎక్సైజ్ సిఐ ఎస్.రాంబాబు తెలిపారు. ఈనెల 8వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు పొడిగించినట్లు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. భీమవరం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో 10న ఉదయం 10 గంటలకు లాటరీ ద్వారా షాపులు కేటాయించనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకూ 9 దరఖాస్తులు అందాయని సిఐ రాంబాబు తెలిపారు.

ఇన్ఫోసిస్కు ఆదిత్య విద్యార్థుల ఎంపిక

తాడేపల్లిగూడెం : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల తాడేపల్లిగూడెం బ్రాంచ్లో ఇన్ఫోసిస్ ఐటికి 10 మంది విద్యార్థులు సెలెక్ట్ అయినట్లు ప్రిన్సిపల్ పి.లక్ష్మీసరోజ బుధవారం ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంవత్సరం ఇంకా డిగ్రీ 6వ సెమిస్టర్లో ఉండగానే 24/7, పిసిఎస్, బిపిఎస్లో ఎన్ఫోసిస్ ఐటిలో ఇప్పటికే విద్యార్థులు ఎంపిక అయినట్లు తెలిపారు. కళాశాల డైరెక్టర్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పలు కంపెనీలు వరుసగా ఉన్నాయని, వాటిలో ఉద్యోగాలు సాధించే మంచి అవకాశం విద్యార్థులకు ఉందని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రటరీ సుగుణ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ నాయుడు అభినందించారు.

భూ సమస్య స్థలం పరిశీలన

మొగల్తూరు : మండలంలోని పేరుపాలెం సౌత్లో భూ సమస్య స్థలాన్ని ఆర్డిఒ దాసిరాజు పరిశీలించారు. ఇటీవల ఆర్డిఒ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గ్రామానికి చెందిన కడలి ఆదిలక్ష్మి తన భూ సమస్యని పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. దీనిపై స్పందించిన ఆయన బుధవారం సంఘటన ప్రాంతానికి చేరుకుని విచారణ చేశారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఆయన వెంట తహశీల్దార్ కె.రాజకిషోర్, ఇన్ఛార్జి ఆర్ఐ ముచ్చర్ల నిరంజన్, మండల సర్వేయర్ ధనరాజ్ ఉన్నారు.

లక్ష్మణేశ్వరంలో 'పొలం పిలుస్తుంది'


రైతులకు సూచనలిస్తున్న అధికారులు

నరసాపురం : మండలంలోని లక్ష్మణేశ్వరం సారవ గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఇ.అనిల్ కుమారి మాట్లాడుతూ రైతులు అధిక మొత్తంలో పురుగుమందులు వాడుతున్నారన్నారు. అవసరానికి మేర మాత్రమే పురుగుమందులను వాడాలని సూచించారు. వ్యవసాయ అధికారి ఎం.సామ్యూల్ జాన్సన్ మాట్లాడుతూ డ్రోన్ల ఆవశ్యకత గురించి వివరించారు. డ్రోన్లతో పురుగు మందులు పిచికారీ చేయడం వల్ల ఖర్చు ఆదా అవుతుందని, కూలీల కొరత తగ్గుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ లక్ష్మీనారాయణ, విఎఎ లక్ష్మీకాంతం, పరసా మురళీ పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఆంజనేయరాజు

ఉండి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఉండి మండల వైసిపి అధ్యక్షులు పెన్మెత్స ఆంజనేయరాజు విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంజనేయరాజు మండలంలోని పలు సమస్యలపై జగన్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. త్వరలోనే నియోజకవర్గాల పర్యటన ఉంటుందని, పర్యటనలో కార్యకర్తలను కలిసి వారి అభిప్రాయాలను కూడా తెలుసుకుంటానని జగన్ ఆంజనేయరాజుకు తెలిపారని అన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన విద్యా సౌకర్యాలు

డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ నిర్మలాకుమారి

గణపవరం : విద్యార్థులకు ప్రభుత్వ కళాశాలల్లోనే మెరుగైన విద్యా సౌకర్యాలు అందుతాయని గణపవరం డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి అన్నారు. బుధవారం స్థానిక కాలేజీలో జరిగిన ఓపెన్ డే కార్యక్రమానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రభుత్వ కాలేజీలో విద్యార్థుల విద్యాభివృద్ధికి కావలసిన ఆధునిక, సాంకేతిక, కంప్యూటర్, లాబ్స్, క్రీడారంగానికి కావలసిన విశాలమైన ఆటస్థలంతో పాటు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని చెప్పారు. అన్ని కోర్సులకు కావలసిన అధ్యాపకులు పూర్తిస్థాయిలో ఉన్నారని పవర్ పాయింట్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సీనియర్ అధ్యాపకులు టి.అక్కిరాజు మాట్లాడుతూ 2020 ద్వారా ప్రవేశపెట్టిన నాలుగేళ్ల డిగ్రీ ఆనర్సు కోర్సు గురించి వివరించారు. అనంతరం కాలేజీలో ఉన్న ల్యాబ్లు, గ్రౌండ్, తరగతి గదులను, స్టాఫ్ రూమ్లను విద్యార్థులకు చూపించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ శ్రీనివాస్ గౌడ్, చాణిక్యా కాలేజీ ప్రిన్సిపల్ అడబాల శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

'విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయాలి'

ఆచంట: రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యాయులు కృషి చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని నరసాపురం డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి డి.మురళీ సత్యనారాయణ అన్నారు. బుధవారం ఎంఇఒ కార్యాలయంలో మండల ప్రధాన ఉపాధ్యాయులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తక్కువ సమయంలో ఎక్కువ చదివే పద్ధతి, చదివిన విషయాలని పూర్తిగా ప్రజెంట్ చేయగల స్టడీ స్కిల్స్ను సంపాదించడానికి ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరమన్నారు. సంవత్సరం అంతా నేర్చుకున్న అంశాలను కేవలం మూడు గంటల్లోనే రాయగలిగే సామర్థ్యాన్ని, విద్యార్థులు అత్యుత్తమ మార్కులు పొందేందుకు ఉపాధ్యాయులు తోడ్పాటు అందించాలన్నారు. విద్యార్థులు భయం వల్ల పరీక్షల్లో తెలిసిన అంశాలను కూడా మర్చిపోతారని, రిలాక్సేషన్ పద్ధతులు పాటించడం ద్వారా దానిని సులభంగా అధిగమించగలిగే లక్ష్యాన్ని సాధించేందుకు శ్రమించే తత్వాన్ని ఉపాధ్యాయులు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రగతి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ ఎ.ఉషారాణి, మండల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళలు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవాలి

ప్రజాశక్తి - నరసాపురం

హస్తకళలలో మహిళలు నైపుణ్యం పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం నరసాపురం మండలం రుస్తుంబాధలో హస్తకళల ఎగుమతి ప్రోత్సాహక సంస్థ ఇపిసిహెచ్ అంతర్జాతీయ లేస్ ట్రెండ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆరు రోజుల పాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం చివరి రోజున జెసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలకు ఆయన చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందించారు. అనంతరం జెసి మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా హస్తకళల ఉత్పత్తులను తయారుచేసి, మార్కెటింగ్ చేసే స్థాయికి మహిళలు ఎదగాలన్నారు. చారిత్రాత్మక నేపథ్యం కలిగిన నరసాపురం లేసు అల్లికలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి, భౌగోళిక సూచికను అందించడం జరిగిందన్నారు. ఈ గుర్తింపు ద్వారా అంతర్జాతీయ మార్కెట్లో నరసాపురం లేసుకు ప్రాముఖ్యత, ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుతో స్థానికంగా తయారైన వస్తువులను దేశంలోనే విక్రయించుట ద్వారా మన ఉత్పత్తులకు గిరాకీ పెరుగుతుందన్నారు. నరసాపురం లేసు అల్లికలకు ఉన్న ప్రాముఖ్యతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాయన్నారు. ఇందుకు అనుగుణంగా ఈ రంగంలో ఉన్న 60 వేల మంది మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ లేస్ ట్రేడ్ సెంటర్ కన్వీనర్ కలవకొలను తులసీరావు, తహశీల్దార్ టి.రాజరాజేశ్వరి, ఇపిసిహెఒహెచ్ సబ్ కమిటీ మెంబర్ కలవకొలను రామచంద్రుడు, కలవకొలను రాజీవ్ చంద్ర పాల్గొన్నారు.

టిడ్కో గృహాలను లబ్ధిదారులకు కేటాయించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్వి.గోపాలన్

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో నిర్మించిన టిడ్కో గృహాలను తక్షణం లబ్ధిదారులందరికీ ఇవ్వాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్వి.గోపాలన్ హెచ్చరించారు. స్థానిక వెంటే వారి తోటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఇళ్ల స్థలాల సమస్య చాలా తీవ్రంగా ఉందన్నారు. భీమవరం పట్టణంలో 2007లో ఇళ్ల స్థలాలకు 81 ఎకరాలు స్థల సేకరణ చేశారని, 2008లో ఇళ్ల స్థలాలు కూడా కేటాయించారని, దానిని మార్చి టిడ్కో గృహాలుగా నిర్మించారని గుర్తు చేశారు. సుమారు 18 ఏళ్లు ఇళ్ల స్థలాల కేటాయింపుకు ప్రయత్నం ప్రారంభిస్తే నేటికీ లబ్ధిదారులకు ఇళ్లను ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. జిల్లాలో వేలాది మందికి ఇళ్లు ఇప్పటికీ స్వాధీనం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో 20,752 మంది లబ్ధిదారుల్లో కేవలం 8 వేల మందికి మాత్రమే కేటాయించారన్నారు. సగానికి పైగా ప్రజలు నివసించే పరిస్థితి లేదన్నారు. విద్యుత్, మంచినీరు, డ్రెయినేజీ వంటి కనీస మౌలిక వసతులు లేవన్నారు. తక్షణం టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని, ప్రభుత్వం టిడ్కో ఇళ్లను స్వాధీనం చేయకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

యువత క్రీడల్లో రాణించాలి : కలెక్టర్

భీమవరం : యువత క్రీడల్లో రాణించి జిల్లాకు కీర్తి ప్రతిష్టతలు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జనవరి 27 నుంచి 30 వరకు రాజస్థాన్ రాష్ట్రం జైపూర్లో నిర్వహించిన ఎస్బికెఎఫ్ 11వ జాతీయ ఆటల పోటీలలో షటిల్, బ్యాడ్మింటన్ విభాగంలో మండలంలోని గూట్లపాడు గ్రామానికి చెందిన రామాయణం దుర్గారావు గోల్డ్, కాంస్య మెడల్స్ను సాధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ఛాంబర్లో ఆయన కలెక్టర్ నాగరాణిని కలిసి షటిల్, బ్యాడ్మింటన్లో డబుల్స్ విభాగంలో స్వర్ణం, సింగిల్స్లో కాంస్య పతకాలు గెలుపొందిన వివరాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దుర్గారావును అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని పతకాలను గెలిచి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కలెక్టర్ను కలిసిన వారిలో దుర్గారావు తల్లిదండ్రులు రామాయణం పల్లారావు, సాయి లక్ష్మి ఉన్నారు.

నిత్యావసర సరుకుల గిడ్డంగి తనిఖీ

నరసాపురం: వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఉన్న పౌర సరఫరాల నిత్యావసర సరుకుల గిడ్డంగిని బుధవారం ఆర్డిఒ దాసిరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిత్యావసర సరకులకు సంబంధించిన నిల్వలు, స్టాక్ రికార్డులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గిడ్డంగిలో నిత్యావసర సరకులకు సంబంధించిన వివరాలను గిడ్డంగి సిబ్బంది ఎం.నందనరావును అడిగి తెలుసుకున్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం

కాళ్ల : కాళ్లకూరు గ్రామంలో పాతపేటకు చెందిన కైలు సువర్ణ కంటి ఆపరేషన్ నిమిత్తం దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ దాట్ల వెంకట రామరాజు ముందుకు వచ్చారు. కైలు సువర్ణ కుమారుడు కైల నతానియేలుకు రూ.5 వేల ఆర్థిక సహాయం బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పెన్మెత్స నాగరాజు, కైలు నతానియేలు పాల్గొన్నారు.

17 నుంచి నైపుణ్య శిక్షణా తరగతులు

ఆకివీడు: మండలంలోని దుంపగడప వివి గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అనుబంధంగా ఉన్న నైపుణ్య శిక్షణా సంస్థ ద్వారా కళాశాలలో ఈనెల 17 నుంచి ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.శారద, ప్రణాళికాభివృద్ధి సంఘం కార్యదర్శి డాక్టర్ పిబి.ప్రతాప్ కుమార్ తెలిపారు. ఈ శిక్షణ మూడు నెలలు కొనసాగుతుందన్నారు. అనంతరం పరీక్షలు నిర్వహించి, ప్రభుత్వ సర్టిఫికెట్లు అందజేయబడతాయని తెలిపారు.

డ్రెయినేజీలు ఆక్రమిస్తే చర్యలు

మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు

తాడేపల్లిగూడెం: తాడేపల్లిగూడెం పురపాలక సంఘ పరిధిలో రహదారికి ఇరువైపులా ఉన్న డ్రెయినేజీలను ఆక్రమిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు హెచ్చరించారు. బుధవారం సాయంత్రం తాడేపల్లిగూడెం పట్టణం కెఎన్ రోడ్డుకు ఇరువైపులా డ్రెయినేజీ ఆక్రమణలను తొలగించారు. డ్రెయినేజీ కల్వర్టులపై వ్యాపారి సామాగ్రి ఉంచరాదని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పంట బోదె ప్రక్షాళన

నరసాపురం : ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా ఎల్బిచర్ల గ్రామానికి చెందిన రైతులు చేయి చేయి కలిపి బుధవారం పంట బోదెలను ప్రక్షాళన చేసుకున్నారు. రబీ సాగు ఆరంభంలోనే సాగునీరు తలెత్తడంతో పంట కాలువలో పూడికను ప్రభుత్వం పరంగా చేపట్టేందుకు ఆలస్యమవుతుందని భావించిన రైతులు స్వచ్ఛందంగా ఏర్పడి బోదెల్లో పూడిక తీసి ఆదర్శంగా నిలిచారు. పంట కాలువలు, బోదెలతో పాటు దర్బరేవు డ్రెయిన్ పూడుపోయిందని, వీటి పరిధిలోని శివారు ప్రాంతాలకు తాగు, సాగునీరు అందేలా సాగునీటి సంఘాల ప్రతినిధులు చర్యలు చేపట్టాలని వైసిపి నాయకులు కోరారు.